నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
ములుగు
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం 3 డిసెంబర్ 2023 SUNDAY, DECEMBER 3, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 8

## కౌంటింగ్ సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి

- ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను మీడియా సెంటర్‌కు అందజేయాలి
- పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా
- కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన, అధికారులు, సిబ్బందితో సమావేశం

8


రాజకీయ పార్టీలు, కౌంటింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా


భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో గల సింగరేణి మినీ ఫంక్షన్‌హాల్‌లో విధుల్లో చేరిన కౌంటింగ్ సిబ్బంది

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ములుగులోని కలెక్టర్ కార్యాలయం, భూపాలపల్లిలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హాళ్లలో ఆదివారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానున్నది. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు, ఒక ఆర్వో టేబుల్ ఏర్పాటు చేయగా, ములుగులో 22 రౌండ్లు, భూపాలపల్లిలో 23 రౌండ్లలో ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. ఇందుకోసం పోలీసులు మూడంచెల భద్రతతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను రెండు జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓట్ల లెక్కింపుపై అవగాహన కల్పిస్తూ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

-జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ), ములుగుటౌన్



# నేడే కౌంటింగ్..

## తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

- ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం
- ములుగులో కలెక్టరేట్ కార్యాలయం, భూపాలపల్లిలో సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ ఓట్ల లెక్కింపు
- విధుల్లో చేరిన సిబ్బంది
- ములుగులో 22 రౌండ్లు, భూపాలపల్లిలో 23 రౌండ్లు..
- ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత, 144 సెక్షన్ అమలు
- ఏర్పాట్లను పరిశీలించిన రెండు జిల్లాల కలెక్టర్లు భవేశ్‌మిశ్రా, ఇలా త్రిపాఠి

8లో


ములుగు కలెక్టరేట్‌లోని ఈవీఎంల స్ట్రాంగ్‌రూం వద్ద పోలీసు బందోబస్తు



విజయోత్సవ ర్యాలీలకు
## అనుమతి లేదు

- ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలి
- పోలీసులకు అన్ని పార్టీలు సహకరించాలి
- కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లొద్దు..
- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

2లో

## సాంకేతికలోపం వస్తే సమాచారం ఇవ్వాలి


ములుగు కలెక్టరేట్‌లో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

- కంట్రోల్ యూనిట్‌లో ఇబ్బందులుంటే అధికారులకు తెలపాలి
- అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించి విధులు నిర్వర్తించాలి
- ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి
- కలెక్టరేట్‌లో ఎన్నికల కౌంటింగ్‌పై అధికారులతో సమావేశం

8